


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 271 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 19 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-



### ఫాస్టాగ్ వార్షిక పాస్..

## ఇదో గేమ్ ఛేంజర్

- పవన్ కల్యాణ్ ట్వీట్
- ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుంది
- ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం

### హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో

# వేగం పెంచండి

- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి
- రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తుల కొనుగోలు జరగాలి
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వినియోగించండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి
- మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును - మిగతా3లో



### కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి

- కేంద్రమంత్రిని కోరిన లోకేశ్
- " రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరిక.
- న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది.




### ఇకపై హిందీ తప్పనిసరి కాదు

- ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు హిందీని మూడవ భాషగా తప్పనిసరిగా బోధించడాన్ని రద్దు
- ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ నూతన నోటిఫికేషన్ జారీ
- మహారాష్ట్ర పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు

# 'ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు



- కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం మాత్రమే నడుస్తోంది
- చంద్రబాబూ.. నాగమల్లేశ్వరరావు భార్యా, కూతురికి ఏం సమాధానం చెబుతారు?
- దారుణమైన పరిస్థితులు ఉన్నాయి అనడానికి ఆంక్షలే నిదర్శనం
- తమకు అనుకూలమైన పోలీసులను ఎన్నికల ఫలితాల వేళ నియమించుకున్నారు
- కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారు.

**విశ్వం వాయిస్ న్యూస్ పల్నాడు**

రాష్ట్రంలో ఎలాంటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అనడానికి కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో పర్యటించిన ఆయన.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరావు ఘటనను ప్రస్తావించారు. అంతకు ముందు.. నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని - మిగతా3లో



### మీ ప్రమేయం లేదు.. ఇక మీదట ఉండబోదు కూడా!


- పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్–అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు
- భారత్–పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు
- కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్‌పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి.



### ఇరాన్‌లోని 1100 లక్ష్యాలను ధ్వంసం చేశాం

- ఇజ్రాయెల్ బలగాల ప్రకటన
- అణు ముప్పును తాము ఒక వ్యూహం ప్రకారం అణచివేస్తున్నాం
- 'మేం ఒక పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణుముప్పును నాశనం చేస్తున్నాం
- మా దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి

### ప్రమాదానికి మూడు నెలల క్రితమే కొత్త ఇంజిన్.. రూ.4 వేల కోట్లకుపైగా బీమా!



# ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్‌కు ప్రోత్సాహం

- ఏలూరు జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం
- పెదవేగి ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష
- రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు
- గత సర్కారు రూ.54 కోట్ల సబ్సిడీ బకాయిలు పెట్టిందన్న మంత్రి
- ఆయిల్ ఫామ్ సాగులో ఏపీని అగ్రగామిగా నిలుపుతామని వెల్లడి



**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ ఏడాది జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంటను విస్తరించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం ఆయన పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని (ఐఐఓపీఆర్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, ఆయిల్ ఫామ్ కంపెనీల ప్రాసెసర్లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ పరిశోధన, అభివృద్ధి - మిగతా3లో

# ఫోన్ ట్యాపింగ్.. ఆంధ్రా నేతలను వదల్లేదు



**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పట్లో ఏపీ నేతల ఫోన్లో కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా సమాచారం అందుతోంది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసునకు సంబంధించి ఎస్ఐబి మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగు కేసులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లను సైతం అప్పట్లో ట్యాపింగ్ చేసినట్లు తెలియడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు కొత్త మలుపునకు దారి తీసినట్లు అయ్యింది. అప్పట్లో కెసిఆర్ తో జగన్మోహన్ రెడ్డికి ఉన్న స్నేహం కారణంగానే చంద్రబాబు, లోకేష్ ను అప్పటి తెలంగాణ సర్కార్ టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఫోన్ ట్యాపింగు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ రాజకీయ ప్రత్యర్థులను వెంటాడారని.. అందులో కాంగ్రెస్ తో పాటు బిజెపి నేతలు బాధితులుగా మిగిలారన్న విమర్శలు ఉండేవి. ఈ నేపథ్యంలో తెలంగాణ - మిగతా3లో

### లొంగిపోయే ప్రసక్తే లేదు

- ఇరాన్ సుప్రీం లీడర్



## నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

- ఇరాన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఇరాన్ హద్దులు మీరిందన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ఇప్పటికే స్పందించడంలో ఆలస్యమైందని ట్రంప్ అభిప్రాయం
- వచ్చే వారం లేదా అంతకంటే ముందే కీలక పరిణామాలని సూచన
- ఇజ్రాయెల్–ఇరాన్ ఘర్షణలో జోక్యంపై ట్రంప్ అస్పష్టత



## ప్రభుత్వ స్థలాల్లో దర్జాగా

# అక్రమ మట్టి తవ్వకాలు



**పేరుకు ప్రభుత్వ భూమి, ఆదాయం అన్యాక్రాంతం**

**"దొరికిన కాడికి దోచేయ్" అన్నట్టు ఇష్టారాజ్య వ్యవహార శైలి**

**అధికారులకు ఫిర్యాదు చేసిన వి.డి.సి చైర్మన్ ఉండవల్లి రాంబాబు**









**రాయవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

మండల కేంద్రమైన రాయవరంలో 1998-2001 సంవత్సరాల మధ్య కాలంలో అప్పటి ప్రముఖుల చొరవతో చుట్టుపక్కల గ్రామాలకు ఉపయోగపడేలా, రాయవరం గ్రామానికి ఆగ్నేయం దిశగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు సుమారుగా ఎకరం భూమిని ఏర్పాటుచేసి, కళాశాల భవనాలు నిర్మించగా, కొంత కాలానికే అక్కడి భూసార ప్రభావంతో భవనాలు బీటలు వారి ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరడంతో, ప్రమాదంగా మారే అవకాశం ఉందని గుర్తించి, నాయకుల చొరవతో జూనియర్ కళాశాలను, గ్రామంలో ఉన్న శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అదనపు భవనం లోనికి మార్చడంతో, ప్రభుత్వ స్థలమైన పాత కళాశాల ప్రాంగణం నిరుపయోగంగా మారగా, ఇదే అదునుగా ఆ ప్రాంతాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్న వారు కొందరైతే, కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలంలోని మట్టిని యదేచ్ఛగా,త్రవ్వకు పోతున్నారు, అడిగేవారు లేరు, అనుమతులు అవసరం లేదు, ఇంకేముంది "దొరికిన కాడికి దోచేయ్" అనే చందాన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు, ప్రభుత్వ ఖాళీ స్థలాలను లక్ష్యంగా చేసుకుని రూ.లక్షల విలువ చేసే మట్టిని దోచుకెళ్తూ కాసులు సంపాదిస్తున్నారు. ఈ కళాశాల ప్రాంగణానికి చెందిన ప్రభుత్వ స్థలాన్ని, ప్రభుత్వ అధికారుల అనుమతి అవసరం లేకుండానే, ఒక బట్టి యజమాని తమ పశువులకు పశుగ్రాసం పెంచడానికి లీజుకు తీసుకున్నానని ఇతరులకు చెబుతూ, సుమారుగా 0.5 ఎకరాల భూమిలో ఉన్న వృక్షాలను నరికివేసి, అక్కడి మట్టిని తమ ఇటుక బట్టీ లోనికి అక్రమంగా తరలించుకు పోయాడని, ఆ మార్గం గుండా ఇతర పొలాలకు వెళ్లే రైతులు రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబుకు విషయం చేరవేయడంతో, వెంటనే రాంబాబు హుటా హుటిన ఆ ప్రాంతానికి చేరి ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించగా, అక్కడి మట్టి అక్రమంగా జెసిబీ యంత్రాల సాయంతో త్రవ్వివేసారని, మహా వృక్షాలను సైతం నరికివేసి ఇటుక బట్టీలకు తరలించారని గమనించి,సదరు లీజుకు తీసుకున్నానని చెబుతున్న వ్యక్తిని ప్రశ్నించగా, ఖాళీ స్థలం మెరకగా ఉండటం వలన పచ్చి గడ్డిని పెంచడానికి నీరు అందడం లేదని ఆ క్రమంలోనే ఖాళీ స్థలంలోని మట్టిని త్రవ్వుకున్నానని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో, అక్రమం జరిగిందని గుర్తించిన రాంబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన మట్టి మాఫియాపై, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి కి ఫిర్యాదు చేస్తూ, రాత్రి వేళల్లో అక్రమంగా జేసీబీ యంత్రాల సాయంతో మట్టి తవ్వకాలు చేపట్టి, ట్రాక్టర్ల ద్వారా మట్టిని ఇటుక బట్టీలకు తరలించుకు పోయారని డి.ఇ.ఇ.వొ కు ఉండవల్లి రాంబాబు తెలిపారు,

### లీజుకు ఎవరు ఏ ప్రాతిపదికన ఇచ్చారు.?

కాగా ప్రభుత్వ స్థలాన్ని సదరు వ్యక్తి పశుగ్రాసం కొరకు లీజుకు తీసుకున్నానని చెప్తున్న మాట ప్రకారం, అతడు ఏ ప్రాతిపదికన లీజుకు తీసుకున్నారు.? లీజుకు తీసుకున్న స్థలంలో వృక్షాలను నరికే హక్కు అతనికి ఉందా? నరికిన వృక్ష సంపదను అక్రమంగా ఇటుక బట్టీలకు, గుట్టు చప్పుడు కాకుండా తరలించి, ఆధారాలు మాయం చేసే అధికారం ఉందా? మట్టిని తరలించడానికి ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా.?

### అనుమతులు తప్పనిసరి

ప్రభుత్వ స్థలాల్లో గానీ ప్రైవేట్ భూముల నుంచి కాని, మట్టిని తరలించాలంటే తప్పనిసరిగా మైనింగ్ (గనులు), రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఒక క్యూబిక్ మీటర్ మట్టికి 42 రూపాయల చొప్పున సీనరేజీ పన్ను చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలించుకు పోతూ, ప్రభుత్వ సంపదను కొల్లగొట్టడమే కాక , ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని తామే దోచుకుంటూ, అధిక ధరలకు మట్టిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, మట్టి మాఫియా మండలంలో మరింతగా పెట్రేగి పోతున్నప్పటికీ అధికారుల చర్యలు మాత్రం అంతంత మాత్రమే ఉండడం గమనార్హం..



# హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సీఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల -3, గుంటూరు2, పలనాడు -1, ప్రకాశం - 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు.

### ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి

పామ్ ఆయిల్ పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్ధతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయం కూడా జరిగినట్టు తెలిపారు. ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్ కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్‌కు ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

కార్యకలాపాలపై ప్రధానంగా చర్చించారు. అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలు, కోకో వంటి అంతర పంటల సాగుపై అవగాహన, డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం, వరి, పొగాకు వంటి సంప్రదాయ పంటల నుంచి ఆయిల్ ఫామ్ వైపు పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ ఫామ్ సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించడం వంటి కీలక అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నతమైన స్థానంలో ఉందని ప్రశంసించారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు, ఆయిల్ ఫామ్ ప్రాసెసర్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. సుమారు 29 మంది శాస్త్రవేత్తలు ఇక్కడ పనిచేస్తున్నారని, 250 ఎకరాల విస్తీర్ణంలో చక్కటి మౌలిక సదుపాయాలతో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు అధిక దిగుబడులు అందించే ప్రక్రియలను, వివిధ పరిశోధనల గురించి సంస్థ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సురేష్ లోతుగా వివరించారని మంత్రి తెలిపారు. ప్రధానంగా ఐదు కంపెనీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలతో ఆయిల్ ఫామ్ పంట సాగుపై సుదీర్ఘంగా చర్చించామని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి సారించామని అన్నారు. అభివృద్ధిలో జిల్లాను ప్రస్తుతమున్న 5వ స్థానం నుంచి 3వ స్థానానికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జీడీపీ వృద్ధికి ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటను మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై ముఖ్యమంత్రి సమక్షంలో పలుమార్లు చర్చించినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని 5 వేల హెక్టార్ల నుంచి 15 వేల హెక్టార్లకు పెంచినట్లు ప్రకటించారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్

**అమరావతి:** జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుందన్నారు.

**వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లు తేనున్న కేంద్రం**

ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును డిప్యూటీ సీఎం కార్యాలయం రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించింది. (అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.)

## ఫోన్ ట్యాపింగ్..ఆంధ్రా నేతలను వదల్లేదు

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరపగా ఏపీలో టిడిపి నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. విదేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరం ద్వారా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సమాచారం.అప్పట్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండేవారు. తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారిద్దరి ఉమ్మడి శత్రువు చంద్రబాబు. 2018లో తెలంగాణలో ఓడించేందుకు చంద్రబాబు ప్రయత్నించారని.. అందుకు రిటర్న్ గిఫ్ట్ తప్ప దని హెచ్చరించారు కేసీఆర్. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సహకారం అం దించి మరింత దగ్గరయ్యారు. అప్పటినుంచి చంద్రబాబును రాజకీయంగా దెబ్బ కొట్టాలని భావించారు ఇద్దరు నేతలు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కి పాల్ప డిందని.. చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా విచారణలో మాజీ ఓఎస్డి వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో ఆ పనికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారంఅయితే ఒక్క టీడీపీ నాయకులే కాదు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ప్రచారంలో ఉంది. విచారణలో కూడా ఇదే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఓఎస్డి వాంగ్మూలంతో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ వుచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో ఫోన్ ట్యాపిం గు ప్రకంపనలు ఏపీకి కూడా తాకాయి. మరి ఎటువైపునకు దారితీస్తాయో చూడాలి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 19 జూన్ 2025




www.viswamvoice.com

# నియోజకవర్గ స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సమీక్ష సమావేశం

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల సహాయ అధికారి తహసిల్దార్ తేజేశ్వరరావు ఆధ్వర్యంలో రాజకీయ పక్షాల సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. టిడిపి, బీజేపీ,వైసిపి ప్రతినిధులు హాజరయ్యారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికల దరఖాస్తులు ఫారం-6, 7, 8 లకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలు చర్చించారు. టిడిపి నేతలు మేడపాటి రవీంద్ర రెడ్డి, ఎ.సత్యనారాయణ, వై.ఎస్.ఆర్.సి.పి. పార్టీ ఐటీ విభాగం కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, బి.జె.పి నాయకులు పందిరి వీర్రాజు లు పలు సమస్యలపై చర్చించారు . ఈ సందర్భంగా రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ స్టేషన్ లో ఓటర్లు సంఖ్య 1000 కంటే తక్కువ ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. యరమాటి వెంకన్నబాబు మాట్లాడుతూ మండపేట మున్సిపాలిటీకి సంబంధించి గొల్లపుంత కాలనీలో పోలింగ్ స్టేషన్ నెం. 93, 94 పరిధిలో నివాసం ఉంటున్న వారి ఓట్లు వేరే పోలింగ్ స్టేషన్ లలో నమోదు అయి ఉన్నాయి అని వారి ఓట్లు 93, 94 లకు బదిలీ చేయాలని కోరారు. అంతేకాకుండా మున్సిపాలిటీకి సంబంధించి ఎన్నికల వివరాలను తెలిపే సహయ ఓటరు నమోదు అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ఈ సమావేశాలకు ఎందుకు హాజరు అవ్వట్లేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఎ. మెహర్ బాబా, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## రాచకొండ సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు

బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్.



**గంద్రోతు వీరగోవిందరావు విశ్వం వాయిస్ రావులపాలెం** రాచకొండను పరామర్శించిన బీజేపీ నేత గంద్రోతు కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్డియే కూటమి నేత ప్రముఖ ప్రజా సేవకులు రాచకొండ శ్రీనివాస్ తండ్రి రాచకొండ సత్యనారాయణ ఇటీవల కాలం చేశారు బుధవారం నాడు రావులపాలెంలో జరిగిన సత్యనారాయణ పెద కార్యక్రమంలో మాజీ డిఎస్పీ చిలకా వెంకట రామారావు బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు. బీజేపీ ఆలమూరు మండలం మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి తదితరులు పాల్గొని సత్యనారాయణ కుమారుడు రాచకొండ శ్రీనివాస్ ని మనవడు యువ నాయకులు రాచకొండ సతీష్ లను పరామర్శించారు ఆయన చిత్రపటానికి పుష్పాలతో నమస్కరించుకుని నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు పల పార్టీల నాయకులు బంధువులు శ్రేయోభిలాషులు వ్యాపారులు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు

## పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 13వ వార్డులో గొట్టుపల్లి లత, పాలచర్ల కిట్టయ్య, 14వ వార్డులో దొడ్డిపట్ల సత్యనారాయణ గార్ల కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే గారి వెంట మేడింటి సూర్యప్రకాష్, ఇరవాడ లక్ష్మి ప్రసాద్, తమ్మా శివశ్రీ, పలివెల వెంకన్న, పలివెల జానకిరామన్న, కుక్కల సత్యనారాయణ, తాత నాగలక్ష్మి, చొల్లంగి దుర్గా పవన్ సాయి, వాదా ప్రసాదరావు, పాలచర్ల శిరీష్ పాల్గొన్నారు

# విద్యా కానుక కిట్లు పంపిణీ

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో శిష్టా అప్పన్న మెమోరియల్ జిల్లా పరిషత్ జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థులకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కానుక కిట్టులను బుధవారం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ సంధర్భంగా గ్రామసర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటివ్ స్కూల్ కి దీటుగా విద్యార్థులకు అన్ని అవకాశాలు కల్పించి ఉన్నతమైన విద్యను అభ్యసించే విధంగా కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్.ఎం బండారు సుభాషిణి, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబీ, విద్యా కమిటీ ఛైర్మన్ పోతుల రాము, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక తరలిస్తున్న లారీలు, జెసిబి లు సీజ్

తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని వెల్లడించిన భూగర్భ గనుల శాఖ రియాలిటీ ఇన్స్పెక్టర్ టి సుజాత




**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ 18:** ఇసుక మట్టి అక్రమ తవ్వకాల పై భూగర్భ, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా చేపట్టిన సాధారణ తనిఖీలలో మండల పరిధిలో బెల్లంపూడి గ్రామం నందు ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న నాలుగు లారీలు రెండు జెసిబి మిషన్లు గుర్తించి అక్కడికక్కడే సీజ్ చేసినట్లు భూగర్భ గనుల శాఖ రియాల్టీ ఇన్స్పెక్టర్ టి సుజాత బుధవారం తెలిపారు.ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్య లు గైకొనడం జరుగు తుందని ఆమె హెచ్చరిం చారు. తప్పనిసరిగా ఇసుక మట్టి తవ్వకాలకు సంబంధించి పక్కాగా అనుమ తులు పొందా లని లేనిపక్షంలో శాఖ పరంగా తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ పి శ్రీ పల్లవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

**కొత్తపేట జూన్ 18. విశ్వం వాయిస్ న్యూస్.** రౌడీ షీటర్లు, నేరస్థులు, వ్యసనపరులతో స్నేహం చేసి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై ఎం. అశోక్ హెచ్చరించారు. ఆలమూరు మండలం సంధిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తోట భవానీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ వివాదాల జోలికి వెళ్లకుండా సన్మార్గంలో పయనించే దిశగా కృషి చేయాలన్నారు. అసాంఘిక శక్తులతో స్నేహాలు చేస్తూ పోలీసు కేసుల్లో ఇరుక్కోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కొన్ని గ్రామాల్లో యువత రౌడీ షీటర్లను ఆదర్శంగా తీసుకోవడం దురదృష్టకరమన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలతో ప్రేమ పూర్వకంగా ఉంటూనే అనునిత్యం కదలికలను గమనిస్తూ భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. యువత ఒకసారి పోలీసు కేసులలో ఇరుక్కుంటే జీవితం పూర్తిగా నాశనం అవుతుందన్న విషయం అందరూ గ్రహించాలన్నారు. అనంతరం డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, కొకైన్ తదితర డ్రగ్స్ ఆనవాళ్ళు కనిపిస్తే సత్వరమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రామాల ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోలేటి సంతోషి అంజిబాబు, దొడ్డా సుబ్బారావు, నల్లా వెంకన్న, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## తులా శేషారావును పరామర్శించిన చైర్ పర్సన్ రాణి



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ద్వారపూడి గ్రామ ఉప సర్పంచ్ తులా శేషారావు ను మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మునిసిపల్ కోప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ లు బుధవారం ద్వారపూడి గ్రామంలో అయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాస్ రావు,మాజీ ఎంపీపీ అడబాల బాబ్జి,వైస్సార్సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్,పొలినాటి సత్యనారాయణ, నామాల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# చిర్ల సోమ సుందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

**కొత్తపేట జూన్ 18. విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట గ్రామం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ నందు చిర్ల సోమ సుందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత కొత్తపేట దిలీప్ 11 టీం అదితిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి కి ఘన స్వాగతం పలికిన గొల్లపల్లి స్వరూప్ రాజ్ విన్నర్స్ కి మరియు రన్నర్స్ కి బహుమతి అందజేసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. గొల్లపల్లి డేవిడ్ రాజు, గొల్లపల్లి స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుంచి జరుగుతున్న చిర్ల సోమ సుందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. మండపేట మరియు కొత్తపేట టీం మధ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్లో కొత్తపేట దిలీప్ 11 టీం విజయం సాధించింది. విన్నర్ కొత్తపేట దిలీప్ 11 టీం కి జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి 70 వేలరూపాయల నగదు మరియు ట్రోఫీ అందజేశారు. కర్రి నాగిరెడ్డి మండపేట రన్నర్ టీం కి 30 వేల రూపాయలు మరియు ట్రోఫీ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## నరేంద్ర మోడీ11 సంవత్సరాలు పూర్తి పాలన అభివృద్ధి కార్యక్రమాలు



**కొత్తపేట ఆత్రేయపురం జూన్.18.విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజవర్గం ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదలు సేవా అణగారిన వర్గాలకు గౌరవం, రైతుల సంక్షేమానికి భరోసా నారీ శక్తిని మరింత ప్రోత్సాహం భారతదేశపు యువశక్తి మధ్యతరగతి వారికి జీవితాన్ని సులభతరం చేయడం వంటి అంశాలపై నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి పాలన చేపట్టటం గురించి ఆత్రేయపురం గ్రామంలో రావిచెట్టు సెంటర్లో స్ట్రీట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఇంచార్జ్ గూడవల్లి రాంబాబు మాట్లాడుతూ 11 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించడం జరిగింది. అన్నయోజన పథకం ప్రధానమంత్రి ఆయుష్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా సహాయనిధి పథకం వంటి అంశాలను పేదలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి పౌరుడికి ఈ హక్కు ఉందని ఆయన చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రమేష్ వర్మ సీతారామరాజు ముదునూరి విశ్వనాథరాజు వెంకట రాజు కాశీ విశ్వనాథరాజు,సూరి, నారాయణరాజు త్రిమూర్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశాఖ వేదికగా యోగాంధ్ర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొత్తపేట జూన్ 18. విశ్వం వాయిస్ న్యూస్ :** 21న విశాఖ వేదికగా జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి నర్సీపట్నంలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వగృహంలో నాయకులు మరియు నాలుగు మండల ఎమ్మార్వోలతో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు, స్పీకర్ అయ్యన్నపాత్రునితో కలిసి పంపిణీ చేశారు.

# రోడ్ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట గొల్లపుంత కాలని రోడ్ లో బుదవారం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు కథనం ప్రకారం మండపేట టీడ్కో అపార్ట్మెంట్లు లో నివసిస్తున్న షేక్ బడే మియా అతని బంధువులు షేక్ బాబులు (45),షేక్ ఇమామ్ షరీఫ్ లతో కలిసి మండపేట కలువపువ్వు సెంటర్ కు మోటర్ సైకిల్ పై వస్తున్నారు. వీరి ముందు వేగంగా వెళుతున్న మోటర్ సైకిల్లిస్ట్ ఆ రోడ్ లోని అక్షర ఆశ్రమం స్కూల్ వద్దకు వచ్చే సరికి ఓ మహిళకు లిఫ్ట్ ఇచ్చేందుకు అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. దీంతో వెనుక నుండి వస్తున్న వీరు బండినీ ఢీ కొట్టి కింద పడ్డారు. దీంతో వాహనం నడుపుతున్న షేక్ బాబుల్ కు తలకు తీవ్ర గాయమయింది. మిగిలిన ఇద్దరికి కూడా గాయాలు అయ్యాయి. స్థానికులు మండపేట ఆసుపత్రికి తరలించారు. కాగా బాబుల్ పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. దీనిపై టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





గురువారం 19 జూన్ 2025
www.viswamvoice.com
ఎడిటోరియల్
విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

# ఫీజు రీ ఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి ఏమైంది బాబు

## హామీలు ఇవ్వడం ..అవి నెరవేర్చకపోవడం చంద్రబాబుకి అలవాటే
## తల్లికి వందనంలో ఆంక్షలు, కోత విధించడం దారుణం
## 23న కలెక్టరేట్ దగ్గర పెద్దఎత్తున నిరసన చేపడుతున్నాం
## ధోరణి మారకపోతే ప్రజల్లో తిరుగుబాటు తథ్యం :జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇచ్చిన హామీలు నెర్వేచేర్చకపోవడం, కక్ష సాధింపు చర్యలతో కాలగడపడం వలన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెల్లుబికుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు.బుధవారం స్థానిక ప్రకాశం నగర్ లోని కార్తికేయ ఎనక్లేవ్ లోని ఆయన నివాసంలో బుధవారం ఉదయం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎన్నికల ముందు హామీ ఇవ్వడం, అధికారం లోకి వచ్చాక వాటిని అమలు చేయకపోవడం చంద్రబాబుకి అలవాటేనని ఆయన అన్నారు. హామీల అమలుపై దృష్టి పెట్టకుండా విపక్ష నాయకులపై వేధింపు చర్యలతో కాలక్షేపం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అయన విమర్శించారు.ఫీజు రీ ఇంబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 23వ తేదీన కలెక్టరేట్ దగ్గర విద్యార్థి యువజనులతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. 1999 ఎన్నికల్లో గానీ, 2014 ఎన్నికల్లో గానీ చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, పైగా అంతకుముందు ప్రభుత్వాలు అమలు చేసిన కార్యక్రమాలను కూడా నీరుగార్చారని రాజా విమర్శించారు. డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీ ఇంబర్స్ మెంట్ పెడితే , 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు దీన్ని నీరుగార్చారని,వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేగంగా ఈ పథకాన్ని అమలు చేసారని రాజా అన్నారు. జగన్ హయాంలో అన్ని హామీలు నెరవేర్చడమే కాకుండా సంక్షేమానికి సంబంధించి కేలండర్ రూపొందించి ఒక్కొక్క నెల ఒక్కొక్క పథకం ద్వారా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచేశారని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇంతకంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలుచేస్తామని నమ్మబలికి, వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రతి ఇంట్లో పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని ఆర్ధికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో ఫీజు రీ ఇంబర్స్ మెంట్ ప్రవేశపెట్టి డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసి చూపించారని, అదే బాటలో జగన్ కూడా అమలు చేసారని అయన అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా ఇంతవరకూ ఫీజు రీ ఇంబర్స్ మెంట్ అమలు చేయకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాజా అన్నారు. పరీక్షలకు వెళ్లనీయకుండా,సర్టిఫికెట్స్ ఇవ్వకుండా యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని,అయినా ఇంతవరకూ ఒక్క కాలేజీ యాజమాన్యానికి కూడా ఫీజు రీ ఇంబర్స్ మెంట్ జమ చేయకపోవడం దారుణమని విమర్శించారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారని ఒక్కరికి కూడా ఉద్యోగం రాలేదని ఆయన ఎద్దేవా చేసారు. నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం వలన ఏడాది కాలంగా రూ 36వేలు బకాయి పడ్డారని ఆయన అన్నారు. రూ 36వేల చొప్పున ఇవ్వడంతో పాటు ఈ ఏడాది నెలనెలా మూడు వేలరూపాయల చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.ఫీజు రీ ఇంబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి అమలు చేయాలనీ కోరుతూ 23వ తేదీన విద్యార్థి, యువజనులతో కలెక్టరేట్ దగ్గర జరిగే ఆందోళన జయప్రదం చేయాలనీ ఆయన పిలుపు నిచ్చారు. ఈ దేశంలో ఎవరూ ప్రవేశపెట్టని విధంగా అమ్మఒడి పథకాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసి చూపించారని, అయితే ఇదే పథకం పేరుని తల్లికి వందనంగా మార్పుచేసి పలు ఆంక్షలు విధించి రూ 15వేలకు బదులు 13వేలరూపాయలు అది కూడా ఏడాది తర్వాత ఇవ్వడం శోచనీయమని రాజా విమర్శించారు. జగన్ హయాంలో రూ 13వేలుఇస్తే తప్పుబట్టి ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నదేమిటని ఆయన ప్రశ్నించారు.ఉచిత ఇసుక అని ప్రకటించి దారుణంగా దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, ఏడాది తిరక్కుండానే వ్యతికరేకత వచ్చేసిందని ఆయన అన్నారు. కూటమి శ్రేణులే ఈ విషయాన్నీ చెబుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి - డాక్టర్ టికే విశ్వేశ్వర్ రెడ్డి

**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం ఉదయం స్తానిక అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సంబంధించి అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా ఇంటి ఇంటికి కాంగ్రెస్ పార్టీ నినాదంతో అనపర్తి దేవిచౌక్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు నాయకులు,కార్యకర్తలు పంపని నిర్వహించారు.కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రలోని బిజెపి పార్టీ భారత దేశాన్ని భ్రష్టు పట్టించే విధంగా పరిపాలన చేస్తుందని, భారతదేశ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తోందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు మీద ఉందని, భారతదేశంలో ఉన్న అన్ని మతాల వారికి, అన్ని కులాల వారికి సమానమైన గుర్తింపును, గౌరవాన్ని కలిగించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందరూ కాంగ్రెస్ పార్టీని బలపరిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్యరెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించితే మాజీ ఎమ్మెల్యే దివంగత నేత తేతలి రామారెడ్డి నాటి స్వర్ణయగం అనపర్తి నియోజకవర్గానికి వస్తుందని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటి రామారావు, బీసీ నాయకులు శ్రీనివాస్, రాజమండ్రి రూరల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వీరభద్రరావు, బిక్కవోలు మండల ప్రెసిడెంట్ కర్రి వెంకట సత్యనారాయణ రెడ్డి, బిక్కవోలు మండల వైస్ ప్రెసిడెంట్ తేతలి స్వరూప రెడ్డి, పెదపూడి మండల ప్రెసిడెంట్ పడాల సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జీవోను అమలు చెయ్యని పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు

## బదిలీల విషయంలో సంచాలకులపై చర్యలు తీసుకోవాలి : జేపీసీ చైర్మన్ కేతా శ్రీనివాసరావు డిమాండ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డాక్టర్ దామోదర్ నాయుడుపై చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎంప్లాయిస్ టీచర్స్ పెన్షనర్స్ మరియు వర్కర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ కేతా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ కేతా శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలోని 2025 మే నెలలో జరిగినటువంటి బదిలీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వారిని వారికి కూడా ప్లేసులో ఆప్షన్ ఇచ్చి బదిలీలు చేపట్టమని ప్రభుత్వం జీవోను పాస్ చేస్తే పశుసంవర్ధక శాఖలోని బదిలీల ప్రక్రియ అందుకు విరుద్ధంగాయని అన్నారు. పశుసంవర్ధన్ శాఖ సంచాలకులు డాక్టర్ దామోదర్ నాయుడు కిందిస్థాయి ఉద్యోగులకు డాక్టర్స్కు సీనియార్టీ ని చూడకుండా, ఉద్యోగులకు చేయకుండా సంచాలకులు దామోదర్ నాయుడు అక్రమ బదిలీలు చేపట్టారు. మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన డాక్టర్



పద్మలీలను విశాఖపట్నం గాజువాక నుండి తప్పించి ఆ పోస్టును వేరే వ్యక్తికి కేటాయించి ఎటువంటి పోస్ట్ ఇవ్వకుండా గాలిలో పెట్టారు. ఇదే విషయంపై డాక్టర్ సురేష్ మరియ అన్యాయం గురైన మిగతా డాక్టర్లు కలిసి సంచాలకులు డాక్టర్ దామోదర్ నాయుడు వద్దకు వెళ్లి అడగగా పద్మలీల భర్త అయిన డాక్టర్ సురేషుని కొట్టడానికి చెయ్యలేపడం చాలా బాధాకరం అని జేపీసీ చైర్మన్ కేతా శ్రీనివాసరావు అన్నారు. గవర్నమెంట్ వారికి ఇచ్చిన జీవో ఎమ్మెస్ నెంబర్ 23ను తుంగలో తొక్కి దామోదర్ నాయుడు చేపట్టిన బదిలీల ప్రక్రియ వలన వేలాదిమంది ఉద్యోగస్తులు అయోమయ స్థితిలో పడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశుసంవర్ధక శాఖ సంచాలకు అయిన డాక్టర్ దామోదర్ నాయుడు పై వెంటనే చర్యలు తీసుకుని వారిని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బాధ్యతలు నుండి తొలగించి ఆ స్థానంలో ఐఏఎస్ అధికారి వారిని నియమించాలని జేఏసీ తరఫున కోరుతున్నాము. సంచాలకులు వారు చేసిన పొరపాటు వలన వేలాదిమంది ఉద్యోగస్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాకుండా చూడాలని కోరుతున్నాము. వాళ్లకు జరిగిన అన్యాయంపై పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. జీవోని తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా బదిలీలు చేసిన డాక్టర్ దామోదర్ నాయుడు పై చర్య తీసుకోవాలి జేఏసీ తరఫున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఏపీ స్టేట్ గౌరవ సలహాదారులు డీ.వి.వి.ఎస్.ఎన్ మూర్తి మరియు జేఏసీ తూర్పుగోదావరి జిల్లా గౌరవ సలహాదారులు పెంకే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**జగిత్యాల :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.అంతకుముందు మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సంధర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐఎఫ్టీ) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ విద్యా బోధన ను గమనించారు .పాఠశాల విషయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలని, పిల్లలకు మంచి భోజనం అందించాలి సూచించారు.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం - ఇందిరా పార్క్‌లో అవగాహన



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం భారతీయ యోగా సంస్థాన్ (రిజిస్టర్డ్), నవభారత లయన్స్ క్లబ్, బి. సరోజిని రామారావు పర్యవేక్షణలో స్థానిక ఇందిరా పార్క్ లో భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతను ప్రతిబింబించే ప్లే కార్డులను యోగ గురు బి.సరోజని రామారావు, శ్రీలత, హిత,డా.హిప్నో పద్మా కమలాకర్,జి.కృష్ణ వేణి,జ్యోతి రాజా,యశోద, పద్మజ,అనిత, రాజ్య లక్ష్మి, ధనలక్ష్మి, సీనియర్ అడ్వకేట్ రాజేంద్ర కుమార్, ఓం ప్రకాష్,రాజా నరసింహ, పవన్, ప్రకాష్, వాకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ శ్రీనివాస్, సాయి రెడ్డి, నరేంద్ర యోగా సాధకులు ప్రదర్శించారు.జోనల్ ఇన్‌చార్జ్ యోగా గురువు బి.రామారావు నేతృత్వం వహించి,యోగా ఆరోగ్యపరమైన ప్రయోజనాలు, మానవజీవితంలో దాని స్థానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ రాజేంద్ర కుమార్ అతిథిగా పాల్గొని యోగా యొక్క చట్టపరమైన హక్కులు,ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్ర గురించి ప్రసంగించారు.ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్:"ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా" ఈ సందేశాన్ని అందించేలా చేయాలన్నారు.యోగ చేయండి, సంతోషంగా ఉండండి, యోగ అనేది దేవునికి, మనుషుల కు ఉన్న యోగ ఒక ప్రాణం, యోగతో ఆరోగ్యం వంటి ప్లే కార్డులు పట్టుకుని పరస్పర చైతన్యం పెంచేలా నినాదాలు చేశారు. కాగా భారతీయ యోగా సంస్థాన్ %-% ఇండిరా పార్క్ సెంటర్ తరఫున ప్రతీరోజు ఉచిత యోగా తరగతులు ఉదయం 6:30 నుండి 7:30వరకూ నిర్వహించ,బడుతు న్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, వాకర్స్ పాల్గొని యోగా ప్రాధాన్యతను సమాజానికి చాటి చెప్పారు. డా.హిప్నో పద్మా కమలాకర్ రచించిన యోగా పుస్తకాన్ని చదవమని సూచించారు.

## బాలసధనం బాలికలకు గొడుగులు, బియ్యం వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక దానవాయిపేట బాలసధనం బాలికల వసతి గృహంలో బాలికలకు బుధవారం వీటీ కళాశాల విశ్రాంత ప్రధానోచార్యులు ఎ శాంతకుమార్ ఆర్థిక సహకారంతో గొడుగులు,యాబై కేజీల బియ్యం,బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు,సదనం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలకు సహాయం అందించిన ఎ శాంతకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీపీ స్కూల్ మరమ్మతులు చేయించి చింతూరు ఐటీడీ ఏ పి ఓ అపూర్వ భరత్ ఐఏఎస్ వారికి కృతజ్ఞతలు- కొండాయి గూడెం గ్రామస్తులు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కొండాయి గూడెం గ్రామంలో జరిగిన సమావేశం మడకం పోద్దయ్య అధ్యక్షతన జరిగింది.ఎంపీపీ స్కూల్ గురించి అనేక పలుమార్లు పి ఓ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. మండల పరిషత్ సమావేశంలో స్కూల్ మరమ్మతులు ప్రస్తావన తీసుకురావడంతో ఈ సమస్య పరిష్కరించినందుకు స్థానిక ఎంపీటీసీ కారం జయసుధ, గ్రామస్తుల తరఫున ప్రాజెక్ట్ అధికారి ని అభినందించారు. తదనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బోర్ర య్యా మాట్లాడుతూ మండలంలోని విద్యకు సంబంధించిన మౌలిక వసతులు ప్రభుత్వమే కల్పించాలి. కూనవరం మండలం లో కుటూర్,బురదగూడెం,తాలగుమ్మ,పాలగూడెం వంటి ప్రాథమిక పాఠశాలలో వర్షాలు వస్తే కురుస్తున్నాయి. వీటి గురించి ప్రభుత్వానికి ఐటీడీఏ పీవో దరఖాస్తులు ఇచ్చిన ఆలస్యం జరిగింది, అలాగే అంగన్వాడీ భవనాలు కూడా మండలంలో శిథిలావస్థలో ఉన్న గ్రామాలు ముల్లూరు భగవాన్ పురం, రేపాక లాంటివి ఎన్నో ఉన్నాయి.వీటి గురించి ఎన్నోసార్లు అధికార దృష్టికి తెచ్చిన పట్టించుకోవటం లేదు.మినీ అంగన్వాడీ సెంటర్లకు భవనాలు లేకుండా అద్దె ఇంట్లో గుడిశాలలో నిర్వహిస్తున్నారు ప్రభుత్వం ఇచ్చే ఆరకో ర జీతాలతో అద్దె ఇళ్లకు అద్దె డబ్బులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు విద్యకు సంబంధించిన కల్పించే వసతులు నిర్లక్ష్యం చేయాకుండ వెంటనే మంజూరు చేయూవలిసింది గా కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు,పాయం సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటిశ్రీనివాసరావు, ఆవుల మురళి,ఆవుల ఉపేంద్ర,తాలూరి శ్రీనివాసరావు, మడెం బాబు పాల్గొన్నారు.

## పొలం పట్టా మార్పిడి, పోలవరం ముంపు సమస్య పరిష్కరించాలని ఐటిడిఏ పీఓ కి వినతి



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** పట్టాదారు మార్పిడి, పోలవరం ముంపు సమస్య పరిష్కరించాలని ఐటిడిఏ పీఓ కి సీపీఐ ఆధ్వర్యంలో వినతి అందించారు. బుదవారం సీపీఐ ఆధ్వర్యంలో చింతూరు బంక్ దగ్గర నుండి ర్యాలీ గా వెళ్లి ఐటిడిఏ ఎదురుగా ధర్నా చేపట్టి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏ పీవో అపూర్వ భరత్ కి అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లడుతూ భూ పట్టా పాస్ బుక్ మార్పిడి చేపట్టాలని, తల్లిదండ్రులు పేరు మీద ఉన్న పాస్ బుక్ లు కుటుంబ వారసుల మీద పట్టా పాస్ బుక్ లు మార్చాలని, మార్పిడి జరగని ఎడల పట్టా దారు మరణిస్తే రైతు భరోసా లాంటి పథకాలు నామినికి అందించాలన్నారు. వారికి అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా గుర్తించాలన్నారు. ఎటపాక మండలంలోని గన్నవరం, కృష్ణవరం గ్రామాలను పోలవరం ముంపులో చేర్చి, పరిహారం, పునరవాసం కల్పించాలన్నారు. గోదావరీ వరదల సమయంలో మరుమూరు గ్రామం నుండి గుండాల గ్రామం వరకు వరదలతో రోడ్డు బ్లాక్ అయ్యి వరద ముంపులో ఉన్నవారికి 3 నెలలకు సరిపడ సరుకులు ఇచ్చి పదివేల రూపాయలు అందించాలన్నారు. 50 సంత్సరాలు నిండిన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, స్పౌస్ పెన్షన్లు అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎలీషాల నాగరాజు , పద్దం సత్తెమ్మ , సున్నం శ్రీను,పొలమంచి సత్యం, చిచ్చడీ శ్రీను, దానే ముత్తమ్మ, పద్దం సీతమ్మ, నానీనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

గురువారం 19 జూన్ 2025

www.viswamvoice.com







## రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేసిన కలెక్టర్





**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 18 :** జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ కింద 521 వ్యవసాయ పనిముట్లను రూ 393 లక్షల రాయితీ తో పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధ వారం స్థానిక కలెక్టరేట్ నందు రైతులకు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా2024- 25 వ్యవసాయ యాంత్రికం ణ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటోవేటర్లు 19, పవర్ టెల్లర్లు 370, ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు 54, బ్యాటరీ స్ప్రేయర్లు 50 పవర్ స్ప్రేర్లు 26 పవర్ రీడర్లు ఒకటి బ్రాస్ కట్టర్ ఒకటి పెరసి 521 పరిక రాలను రూ 393 లక్షల రాయితీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంపిణీ చేసిన పరికరాల పనితీ రును అడిగి తెలుసు కున్నారు హార్వెస్టర్స్ ద్వారా వరి కోత నిర్వ హణకు మాన్యు వల్గా వరి కోత నిర్వహణకు అయ్యే వ్యత్యాసా లను వరిగడ్డి సేకరణ అంశా లపై ఆరా తీశారు. యాం త్రికరణ ద్వారా ఖర్చు రూ.6 వేలు మాత్రమే అవుతుందని మాన్యు వల్గా అయితే 16,000 వరకు ఖర్చు అవుతుం దని జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. ప%శీ% టకా లువలో చెత్తాచెదారాలు వేయకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ వ్యర్ధాలను కాలువలో వేయకుండా చర్యలు తీసుకోవా లని రైతులు జిల్లా కలెక్టర్ వారిని కోరగా చెత్తాచె దారాలు విచ్చలవిడిగా వేయకుండా గ్రామపం చాయ తీలు వారీగా చర్యలు గైకొనడం జరిగిందన్నారు. చిన్న స న్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై పనిముట్లు సరఫరా చేయడం జరిగిందన్నారు కర్షక పోర్టల్ ద్వారా లబ్ధిదారుల సాంకేతిక ప్రభుత్వ డేటా ను వినియోగించి పారద ర్శకంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు సిబ్బంది రైతులు పాల్గొ న్నారు

## కాటవరంలో శ్రీ శ్రీ శ్రీ పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న రుడాచైర్మన్ బొడ్డు,ఎం పి పురంధరేశ్వరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని కాటవరం గ్రామంలో శ్రీ పాసాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి,రుడా , చైర్మన్ తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ %ద% రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.వీరివెంట తెలుగుదేశం, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబాజీపేట మండల తెదేపా నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా గుడాల ఫణి, రవణం రాము



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండల తెలుగు దేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక బుధవారం అంబాజీపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో బుధవారం జరిగింది. ఈ ఎన్నికలో మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులుగా గుడాల ఫణి, రవణం శ్రీ రాములు (రాము) ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి గుడాల ఫణి, మట్టపర్తి చంద్రశేఖర్ ల మధ్య ఎన్నిక నిర్వహించగా మొత్తం 32 ఓట్లలో మట్టపర్తి చంద్రశేఖర్ కి కేవలం 5 ఓట్లు రాగా, గుడాల ఫణి 27 ఓట్లు సాధించి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఇటీవలే మండలంలోని 16 గ్రామాల తెదేపా గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తి అయ్యాయి.

**16 గ్రామాల వారీగా తెదేపా అధ్యక్ష, కార్యదర్శుల వివరాలు.**

పసుపల్లి: పెట్టా కృష్ణ, గుత్తుల నాగరాజు. వక్కలంక: గుత్తుల అరుణ్ కుమార్, నేదునూరి సూర్య వెంకట రమణ. ముక్కామల: ముషిణి మణికంఠ, యడ్లపల్లి నరేష్. ఇరుసుమండ: సుంకర గణపతి రావు, మోర్త వెంకట సాయి. పుల్లేటికుర్రు: ఏం.పి.టి.సి పబ్బినీడి రాంబాబు, దొమ్మేటి సురేష్ కుమార్. పెదపూడి: తిరుమనాథం హనుమంతరావు, పెదపూడి శ్రీనివాసరావు. మొసలపల్లి: అంబటి నాగేశ్వరరావు, మట్టపర్తి నాగ సత్యనారాయణ. గంగలకుర్రు: యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వీర వెంకట సత్యనారాయణ. చిరతపూడి: వారా శ్రీనుబాబు, సానబోయిన అర్జునరావు. ఇసుకపూడి: యనమదల సాయిబాబా, కోడేటి గంగాధర రావు. నందంపూడి: కేతా అర్జునుడు, విప్పర్తి నారాయణరావు. తొండవరం: పెచ్చెట్టి వెంకట దుర్గాప్రసాద్, నాగళ్ల వెంకటేశ్వరరావు. వాకలగరువు: చప్పిడి శ్రీను, క్రాప నాగభూషణం. కముజువారిలంక: బొక్కా శ్రీనివాసరావు, వాసంశెట్టి నాగ సుబ్రహ్మణ్యం. మాచవరం: దొమ్మేటి శ్యామ్, నేదునూరి నాగేశ్వరరావు. గంగలకుర్రు అగ్రహారం: మంద నాగరాజు, మట్టపర్తి వీర వెంకట సత్యనారాయణ. నియమితులయ్యారని తెదేపా నాయకులు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, కాటవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భం గా, శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు బుధవారం జరిగిన ఈ జాతర మహోత్సవంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినే టర్ బత్తుల వెంకట లక్ష్మీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా, బత్తుల వెంకట లక్ష్మి శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారిని దర్శించి, కాటవరం గ్రామ ప్రజలు నిత్యం సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని మరియు అందరి పైన అమ్మవారి దీవెనలు ఉండాలని శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారిని వేడుకున్నా రు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతోనూ మరియు గ్రామ పెద్దలతో వివిధ అంశాలపై చర్చించి, అమ్మవారి జాతర మహోత్సవానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కలిసి బత్తుల వెంకట లక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్.సి.ఎస్.మిల్స్ స్కూల్లో విద్యామిత్ర కిట్లు పంపిణీ

### 5న మెగా పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మిగిలిన కిట్స్ అందజేత




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 9వ డివిజన్ బర్మా కాలనీ ఆర్.సి.ఎస్.మిల్స్ మునిసిపల్ కార్పొరేషన్ మోడల్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్స్ లో భాగంగా టెక్ట్స్ బుక్స్, బట్టలు ఎస్.ఎం.సి చైర్పర్సన్ దొడ్డి వెంకట లక్ష్మి, వార్డ్ ఇంచార్జి కోసూరి చండి ప్రియ ఆధ్వర్యంలో పంపిణి చేసారు. ఈవిషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు గొల్లపల్లి తెలిపారు. కిట్స్ లో మిగిలిన షూస్, సాక్స్, బెల్ట్స్ , బాగ్స్ జులై 5న జరుగబోయే మెగా పేరెంట్స్ కమిటీ అధ్యర్యంలో పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయేలా రాష్ట్రవ్యాప్తంగా మండల, జిల్లాపరిషత్, పురపాలక, నగరపాలక, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పారదర్శకంగా ట్రాన్స్ఫర్స్, ప్రమోషన్స్ నిర్వహించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ కి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలి యజేశారు. డి. ఏ లు, పి. ఆర్. సి బకాయిలు,నూతన పి. ఆర్. సి కమిటీ ఏర్పాటు చేసి ఉద్యోగులకు ఆర్థికంగా ప్రయో జనాలు చేకూర్చి ఉద్యోగుల మన్ననలు పొందుతారని అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ ఎం. రత్నజ్యోతి,ఎం.లక్ష్మిప్రసన్నటి.కళ్యాణి,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో రైతులే శాస్త్రవేత్తలు : కలెక్టర్ ప్రశాంతి.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామాల్లో తీవ్రంగా శ్రమించి అన్ని పంటలు పండించే రైతును మించిన శాస్త్రవేత్తలు లేరని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. బుధవారం బొల్లెద్దుపాలెం గ్రామంలో రైతులకు ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకుని నేలతల్లిని కాపాడుకోవాలని సేంద్రీయపద్ధతిలో పశువుల పెంట, పచ్చిరొట్ట ఎరువులు, జీలుగా, నవధాన్యాలు ఉపయోగించి భూమితల్లికి గ్రీన్ కవర్ ఏర్పడేటట్లు చూసుకోవాలని తద్వారా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను తింటే ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో కొద్దిసేపు వ్యవసాయ సాగు వివరాలు అడిగి తెలుసుకుని, కూలీలు, ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న యంత్ర పరికరాలు రెండింటిలో గల వ్యత్యాసం, రైతులకు ఏది ప్రయోజనాకరంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఐదు అడుగుల రోటవేటర్ ఉపయోగకరంగా లేదని, ప్రభుత్వం అందిస్తున్న రేటు కంటే, బయట మార్కెట్లను తక్కువ ధరకు లభిస్తున్నాయన్నారు. వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వ సంక్షేమపథకాలను చిన్న, సన్నకారు రైతుల దృష్టికి తీసుకురావడం లేదని, ఒక్క బొల్లెద్దుపాలెం గ్రామంలోనే ప్రభుత్వం నుండి సుమారు 35లక్షల పైబడి ధాన్యం బకాయిలు రావాలని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో సుమారు675 మంది చిన్న, సన్నకారు రైతులకు 50% రాయితీపై 358.28కోట్లు విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతానికి రావడం వల్ల రైతుల నుండి వాస్తవాలు గ్రహించానని, ఉన్నతాధికారులతో మాట్లాడి ఇకనుండి 6, 8, 10 అడుగుల రోటవేటర్ అందించేటట్లు చూస్తానన్నారు. సత్యసాయి త్రాగునీరు పథకాన్ని జిల్లా ప్రజాపరిషత్తు ఆధ్వర్యంలో ఉద్యోగుల జీతాలు, పైప్లైన్ అభివృద్ధికి చర్చలు జరుగుతున్నాయని త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. ప్రభుత్వం పరిమితిని మించి రైతుల నుండి ధాన్యం సేకరించిందని దీంతో రైతులకు కొద్దిగా జాప్యం జరుగుతుందని, త్వరలోనే రైతులు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేటట్లు చూస్తానన్నారు. రైతులు తమ భూములకు భూసార పరీక్షలు చేయించి, భూమి చౌడు పారకుండా చూడవలసిన బాధ్యత ఉందన్నారు. వ్యవసాయంలో ఎరువులు పురుగుమందులు వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయాన్ని చేస్తే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయని తద్వారా ప్రజారోగ్యం పరిరక్షణతో పాటు ఆర్థికంగా ఎదగొచ్చు అన్నారు. సేంద్రీయ పద్ధతిలో రెండు,మూడేళ్లు దిగుబడి తక్కువగా ఉన్న క్రమేపి దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకొని వ్యవసాయంపై చర్చించుకుంటే, సమస్యల పరిష్కారంతోపాటు మిమ్మల్ని మించిన సైంటిస్టులు మరొకరు ఉండరన్నారు. అనంతరం వ్యవసాయ యంత్ర పరికలను రైతులకు ఆమె చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు మాధవరావు, ఏడిఏ మల్లికార్జునరావు, ఏవోలు గౌరీదేవి, రాజేశ్వరి, రామతులసి, డిఆర్సి ఏడిఏ జయ రామలక్ష్మి, సర్పంచ్ కురుమళ్ళ వెంకటరామకృష్ణ, రైతులు పుప్పాల వెంకటరత్నం,అల్లి సింహాచలం, కడిం భార్గవ్, ఆత్మకూరు వెంకట రామకృష్ణ, నక్కా బాపూజీ, వ్యవసాయశాఖ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతపల్లి వాగులో ఇద్దరు యువకులు మృతి.

### – కోటి కేశవరం గ్రామంలో విషాదఛాయలు.





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని కోటికేశవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పిక్నిక్ నిమిత్తం సీతపల్లి వాగులో స్నానానికి దిగి పీతల రాకేష్(21) గుమ్మడి హర్ష(20) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం బుధవారం కోటికేశవరం గ్రామానికి చెందిన కొద్ది మంది యువకులు పిక్నిక్ పేరుతో సీతపల్లి వాగు వద్దకు వెళ్లారన్నారు. అక్కడ వాగులో స్నానం చేయుచుండగా ఇద్దరు యువకులు గల్లంతే మృతి చెందినట్లు తెలిపారు. మృతులు ఇద్దరు పిక్నిక్ పేరుతో అనంత లోకాలకు వెళ్లిపోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నా యి. మృతుడు రాకేష్ (వాలీబాల్ ప్లేయర్) మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు.

## యోగాతో అందం, ఆరోగ్యం ఏకాగ్రత, మానసిక వికాసం

### యోగేంద్ర 2025 లో వెయ్యి మంది ఆదిత్య విద్యార్థులు






**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ప్రసన్నశ్రీ ఆధ్వర్యం లో జరిగిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో ముందుగా వందేమాతరం గీతంతో ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ మరియు పి. జి.కళాశాలల ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్, ఎస్.కె. ఎన్. రెహమాన్,చంద్రశేఖర్, రామకృష్ణ లు,వైస్ ప్రిన్సిపాల్స్ కె ఆనందరావు,పి దుర్గాప్రసాద్, అధ్యాపక సిబ్బంది సోను ప్రసాద్, కె.ప్రసాద్ రాజు,ఇంచార్జి రమాదేవి, తదితరులు పాల్గొన్నా రు.ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన 1000 మంది ఎన్.ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు ఆదికవి నన్నయ విశ్వవి ద్యాలయం లో జరిగిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో కూడా వీళ్లు యోగా శిక్షణ పొంది అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. ఎన్ఎస్ఎస్ క్యాంపులలో సైతం మీరు యోగ సాధన చేస్తారని,యోగా అందం, ఆరోగ్యమే గాక, ఏకాగ్రత, మానసిక వికాసం కలుగుతాయని రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన ఆదిత్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు తాను కూడా ప్రతిరోజు యోగసాధనలో ఉంటానని తెలిపారు. డాక్టర్ బి హెచ్ వి రమాదేవి మాట్లాడితే తమ విద్యార్థినీ విద్యార్థులకు శారీరక మానసిక బలం చేకూర్చటానికి, యోగ గొప్ప వరంగా పని చేస్తుందని తెలిపారు.వెయ్యి మందికి పైచిలుకు అత్యధిక సంఖ్యలో యోగాంధ్ర 2025 లో పాల్గొన్నందుకు చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. ఎన్. సు గుణా రెడ్డి తమ హర్షం వ్యక్తం చేశారు. లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కినందుకు తమ సంస్థ కృషి ఎంతగానో ఉందని వారు ప్రోగ్రాం ఆఫీసర్లను వాలంటీర్లని అభినందించారు.

# ప్రత్తిపాడు జనసేనకు ప్రోటోకాల్ ఉల్లంఘన అవమానం

## స్వజనుల ముందే అవమానించారంటూ గుర్రు.. జనసేన అధ్యక్షుడు పవన్ కు ఫిర్యాదుకు రంగం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్.డి.ఏ. కూటమి పరిపాలనలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, ఇతరత్రా ప్రభుత్వ అధికారిక కార్యకలాపాల్లో మంగళవారం వరకూ జనసేన పార్టీకి లభించిన ప్రోటోకాల్ సగౌరవం బుధవారం నాటి కార్యక్రమంలో పాటించక పోవడంపై నియోజకవర్గ జనసేన పార్టీ గుర్రుగా ఉంది. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వ ఏడాది కాలం పాలనలో పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటూ వస్తోన్న ఈ ప్రోటోకాల్ ఒక్కసారిగా ఈ బుధవారం ఆగిపోవడం వెనుక ఆంతర్యం జనసేన పార్టీకి అంతుపట్టడం లేదు. దీంతో జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ తీర్మానించింది. ఈ మేరకు పార్టీ ఒక మీడియా ప్రకటనను విడుదల చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. శంఖవరం మండలం కత్తిపూడిలో ఏర్పాటు చేసిన 2 మినీ వాటర్ ట్యాంకులు, నిర్మాణం పూర్తయిన 1 సీసీ రోడ్డును గౌరవ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారం ప్రారంభించారు. అలాగే త్వరలో నిర్మాణం చేపట్టనున్న రెండు కాంక్రీటు సిమెంట్ రోడ్ల ప్రారంభ పనులకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు తల్లికి వందనం లబ్దిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పటాలకు క్షీరాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే, తెలుగు దేశం



పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా నియోజకవర్గ జనసేన పార్టీ నేతలకు గాని పార్టీ శ్రేణులకు గానీ ఏ విధమైన ఆహ్వానం అందించలేదు. ప్రోటోకాల్ నూ పాటించలేదు. ఒక విధంగా చెప్పాలంటే ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేనలో ఒక్క కత్తిపూడి గ్రామం నుంచే జనసేన పార్టీ ముఖ్య నేతలు అంతా ఉన్నారు. రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శిగా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడుగా ఉన్న మేడిసెట్టి సూర్య కిరణ్ నియోజకవర్గ పార్టీ ఇంఛార్జిగా కొనసాగుతుండగా, జిల్లా పార్టీ కార్యదర్శిగా జ్యోతుల శ్రీనివాసు, జిల్లా పార్టీ కార్యనిర్వహక కమిటీ సభ్యుడుగా కరణం సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడుగా గాబు సుభాష్, విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులుగా గొర్లి నాగేశ్వరరావు ఇదే గ్రామం నుంచి పార్టీకి, ప్రజలకూ విశేషమైన సేవలను అందిస్తున్నారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన జనసేన నేతలు అంతా కత్తిపూడి స్థానికులే కావడం, ఇదే గ్రామంలో ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాహిత కార్యక్రమాలకు ఎన్.డి.ఏ. లో భాగస్వామ్య పార్టీయైన జనసేనలోని ఈ నేతలను ఆహ్వానించక పోవడం ద్వారా తమ స్వజనుల ముందే తమను అవమాన పరచినట్లైందని జనసేన నేతలు, పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. జరిగిన అవమానంపై పార్టీ శ్రేణులు గుప్పిస్తున్న ప్రశ్నలకు నియోజకవర్గం జనసేన పార్టీ నేతల వద్ద తగు సమాధానం కరువైన పరిస్థితి ఎదురైంది. ఇటువంటి అవమానకర పరిస్థితి ఇక ముందు కూడా జరగ కూడదంటే జనసేన రాష్ట్ర పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయడం ఒకటే మధ్యే మార్గంగా నియోజకవర్గం జనసేన పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

## కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 24వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నివాళి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** బహుముఖ ప్రజ్ఞాశాలి, కమ్యూనిస్టు నేత కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 24 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సుందరయ్య భవన్ లో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా, నగర నాయకులు వర్మ, ప్రసాద్ లు ముందుగా మోటూరు హనుమంతరావు చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెంటర్ శాఖా కార్యదర్శి కె.వీరబాబు మాట్లాడుతూ సుధీర్ఘ కాలం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గా పనిచేసిన మోటూరు హనుమంతరావు వక్తగా, రచయితగా, పత్రికా సంపాదకులు గా, ప్రజా నేతగా, ప్రజా ప్రతినిధిగా పని చేసారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో శాసన సభ్యుడిగా, శాసన మండలి సభ్యుడిగా మరియు రాజ్యసభ సభ్యుడు కూడా ప్రజా వాణి వినిపించారని తెలిపారు. విశాలాంధ్ర ఎడిటర్ గా, ప్రజాశక్తి దినపత్రిక కు సుదీర్ఘ కాలం ఎడిటర్ గా పని చేసారని పేర్కొన్నారు. భార్య మోటూరు ఉదయం ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం వ్యవస్థాపకుల్లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమంలో , పత్రికా రచనలో యువతను ప్రోత్సాహించిన మోటూరు హనుమంతరావు సేవలు చిరస్మరణీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తో పాటు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణ, భూలక్ష్మి, రాణి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరం మండల విద్యుత్తుశాఖపై జనసేన నేత ఆరోపణలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం అవినీతి కేంద్రంగా మారిందని, ఇక్కడ ఇవ్వనిదే సిబ్బంది పనిచేయరని, వారు అడిగింది ఇవ్వకపోతే ఏదో కొర్రీ వేసి వారాలు, నెలలు తరబడి కార్యాలయం చుట్టూ తిప్పించు కుంటారే తప్ప చేయాల్సిన పని మాత్రం చేయరని విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు ఆరోపించారు. ఎందుకు పని చేయరని ప్రశ్నిస్తే మాత్రం వారు చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తారనీ, అధికార్లకు చెప్పుకోండి... మాకు ఏమీ భయం లేదన్నట్టుగా సిబ్బంది వ్యవహార శైలి ఉంటుందని నాగేశ్వరరావు మరింత ఆరోపణలు గుప్పించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో తన ఇంటికి ఉన్న సర్వీస్ వైరు తెగివేలాడుతున్నదని, సరి చేయమని చెపితే చేయని వ్యవహారాన్ని బుధవారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. తీగలను సరిచేయమని కత్తిపూడి లైన్మెన్ కి ఫోన్ చేశాను. ఎంతో కొంత ఫార్మాలిటీస్ ఇచ్చి నట్లయితే వచ్చి బిగిస్తానని, లేదంటే అది మా పని కాదు ప్రైవేట్ వర్కర్ల చేత చేయించుకోండని సమాధానం ఇచ్చాడు. ముందుగా ఇవ్వలేదని సర్వీస్ వైరు బిగించలేదు సరిగదా ఉన్న వైరును మొత్తం పీకుకొని పట్టుకు పోయాడు లైన్మెన్. మంగళవారం నుండి బుధవారం వరకూ సర్వీస్ వైరును బిగించలేదు కదా నీ దిక్కున చోట చెప్పుకో అని సమాధానం ఇచ్చాడు. జరిగిన సంఘటన ఏఈ కు చెబితే నేను మాట్లాడి పంపిస్తానని చెప్పారే తప్ప అంతకు మించి పురోగ తి లేదు. ఒక జనసేన నాయకుడు డిఆర్యుసిసి సభ్యుడు గుర్తింపు ఉన్న మనిషి పరిస్థితే ఈలా ఉంటే, సామాన్య కస్టమర్ల విద్యుత్ సమస్యలపై వీరు ఎలా స్పందిస్తారో అర్థం చేసుకోవచ్చని నాగేశ్వరరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన తల్లికి వందనం పేరుతో చదువుకునే విద్యార్థులు ఉన్న తల్లుల అకౌంట్లో రూ.13,000లు చొప్పున జమ చేసింది. నగదు జమ కాని వారు ఎందువల్ల ఆగిపోయిందో కారణాలు సరి చేయించుకుని , మరల దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా జులై ఐదున నగదు జమ చేస్తామని ప్రకటించింది. దీంతో కొందరు తమకు 300 యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు నమోదు అవ్వడంతో తల్లికి వందనం పథకానికి అర్హులు కాకుండా పోయారు. వారంతా గ్రామ సచివాలయం



లోనికి వెళ్లి అడిగితే గృహ వాడకం విద్యుత్ 300 యూనిట్లు రావడంతో ఆగిపోయిందని చెప్పడంతో లబ్ధిదారులంతా ఏ ఈ కార్యాలానికి వెళ్లి తమకు 300 యూనిట్ల విద్యుత్తు వాడకం ఉండదని, తమ విద్యుత్ బిల్లులు మూడు నెలలు ప్రింట్లు ఇవ్వాలని అడిగితే, మీకు 300 యూనిట్ల విద్యుత్ వినియోగం వలనే పథకానికి అర్హులు కాకుండా పోయారని రుజువు చేసే పత్రాలు పట్టుకుని రండి అప్పుడు ఇస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి పంపి వేసారే తప్ప, ఏ ఒక్క లబ్ధిదారునికి వారు న్యాయంగా పనిచేసింది లేదు. ఇది శంఖవరం మండల విద్యుత్ ఉద్యోగుల పనితీరు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని గొర్లి నాగేశ్వరరావు పత్రికాముఖంగా కోరారు. ఇదే విషయమై మండల విద్యుత్ శాఖ ఏఈ. భగతి కుమార్ ను బుధవారం రాత్రి 8.40 గంటలకు చరవాణీలో వివరణ కోరగా... ప్రైవేటు వాహనం రావాణా వల్ల గొర్లి నాగేశ్వరరావు ఇంటి విద్యుత్ తీగలు మంగళవారం తెగిపోతే బుధవారం ఉదయం ఫిర్యాదు చేస్తే సాయంత్రం 3.40 గంటలకు సరిచేసామని బదులు ఇచ్చారు. అమ్మ ఒడికి సంబంధించి తమ కార్యాలయానికి వచ్చి అడిగిన వారు అందరికీ మూడు నెలల విద్యుత్తు బిల్లుల ప్రింటు కాపీలను మూడు రోజులుగా ఇస్తూనే ఉన్నామనీ, కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు సామెత మాదిరిగా ఎంత సేవ చేస్తూంటే అంతా ఈ మండలంలో విమర్శలు వస్తాయనీ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# మాట నిలబెట్టుకోవడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం

## కత్తిపూడిలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఎన్.డీ.ఏ. కూటమి నేతలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, ఆయా పథకాలకు కార్యరూపం ఇచ్చి అమలు చేయడం మన ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే వరుపులు సత్యప్రభ శ్లాఘించారు. ఒక కుటుంబంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉంటే అంత మందికీ తల్లికి వందనం పథకంలో ప్రతీ విద్యార్థికీ రూ. 15,000 ఇస్తామని హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో మునుపటి ఏ ప్రభుత్వమూ ఇవ్వని రీతిలో విద్యా సంస్థలు ప్రారంభం అయ్యిన తొలి రోజునే రాష్ట్రంలోని దాదాపు 67.27 లక్షల మందికి ఒకే సారి నగదును లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో జమ చేసారని ఎమ్మెల్యే సత్యప్రభ వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని 1,2,4 వార్డుల్లో రెండు మినీ వాటర్ ట్యాంకులను, ఒక కాంక్రీటు సిమెంట్ రోడ్డునుఎమ్మెల్యే ప్రారంభించారు. మరో కాంక్రీటు సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభానికి శంఖుస్థాపన చేశారు. పోసిన చంటి ఇంటి ముందు కాంక్రీటు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన చోట తల్లికి వందనం లబ్ధిదార మహిళలు కొందరు ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా మిత్ర పథకం విద్యా సామాగ్రిని ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడారు. తల్లికి వందనం సొమ్ములు జమకావడంతో చిన్నారి విద్యార్థులు, వారి తల్లులు మొహాల్లో సంతోషంతో నవ్వులు విర బూస్తుంటే పథకం విజయవంత మైందని అన్నారు. సొమ్ములను జమచేసి ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవడంతో మాకు కూడా మా (ఇచ్చిన మాట) మీద నమ్మకం కలిగిందని ఎమ్మెల్యే తన అనుభూతిని వ్యక్తం చేశారు. తల్లికి వందనం రూ. 15,000 లకూ రూ. 13,000 లనే జమచేసారు. మిగతా రూ. 2,000 లు మంత్రి లోకేష్ జేబుల్లోకి వెళ్ళాయాని తప్పుడు విమర్శలు చేస్తున్నారు. అది సరికాదు. ఆ సొమ్ము పాఠశాలల అభివృద్ధికి (జిల్లా కలెక్టర్ ఖాతాకు) జమ అయ్యాయన్న విషయం మీ అందరికీ తెలిసిందేనని వివరించారు. విద్యా వ్యవస్థను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఘనత మంత్రి నారా లోకేష్ కి దక్కు తుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలు సక్రమంగా వినియోగించుకొని ఉన్నత స్థాయి కి చేరుకోవాలి అన్నారు. నియోజవర్గంలో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించడం, ప్రతి ఇంటి ముందు కాంక్రీటు సిమెంటు రోడ్డును నిర్మించడం లక్ష్యంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, రాష్ట్ర టిఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల కోసమే కూటమి ప్రభుత్వం.... రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ...



రైతులు ఎకరం కూడా ఇబ్బంది లేకుండా సాగు చేసుకునేందుకు వీలుగా కాలువలలోని పూడికలు తీయడం జరుగుతొందనీ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ గారు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో కాలువల పూడికతీతను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వము, ప్రైవేటు వారి సహకారంతో కాకినాడ రూరల్ మండలం, కరప మండలంలో కాలువల పూడికతీతపనులను వేగవంతం గా చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎకరానికి ఎక్కువ బస్తాల పండే విధంగా కూటమి ప్రభుత్వం అన్ని విధాల రైతులకు సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కూటమి నాయకులు, రైతులు, వీఆర్వో శివరామకృష్ణ,ఎస్సై మూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం త్రాగుతున్న ఐదుగురు అరెస్ట్



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్తిపాడు ఎస్ ఐ తన సిబ్బంది తో కలిసి దాడి చేసి, ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నా రు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రతిపాడు ఎస్ ఐ లక్ష్మీ తెలిపారు.

## కాకినాడ బీచ్ లో యువతి యువకుడిని బెదిరించి సెల్ ఫోన్ మరియు గోల్డ్ రింగ్ దొంగిలించిన దుండగులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక దోపిడీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన జూన్ 8, 2025న రాత్రి 10:20 గంటల సమయంలో కాకినాడ రూరల్ మండలం, నేమం గ్రామంలోని చౌదరి మెమోరియల్ వద్ద చోటుచేసుకుంది. ఒక యువతి యువకుడు బీచ్‌ను చూడటానికి చౌదరి మెమోరియల్ ప్లేస్‌కు వెళ్లారు. అక్కడ చీకటిగా, నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో నడుస్తుండగా, ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వారిని కత్తులతో బెదిరించి వారి వద్ద నుంచి గోల్డ్ రింగ్ మరియు మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నారు. ఆ తరువాత ముగ్గురు ముద్దాయిలు దొంగిలించిన మొబైల్ ని నాలుగో మద్దాయికి ఇవ్వగా నాలుగో ముద్దాయి ఆ అమ్మాయి సెల్ ఫోన్ ద్వారా బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినాడు. పిర్యాదు దారుడు ఇచ్చిన రిపోర్ట్ పై జూన్ 11న కేసు నమోదు చేసుకున్న తిమ్మాపురం ఎస్సై దర్యాప్తు ప్రారంభించి, మొత్తం నలుగురు నిందితుల్లో ముగ్గురిని అనగా ఏ 2.ముల్కి మారుతి శ్రీ సాయి రామ్, ఏ 3.కుండల హేమంత కుమార్, ఏ 4.దారా నాని అనువారిని జూన్ 17న మధ్యాహ్నం 2:30 గంటలకు పట్టుకున్నారు. వారి వద్ద నుండి బాధితురాలి సెల్ ఫోన్, దోపిడీకి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నారు. వీరు గతం లో పలు దొంగతనాల కేసులలో ముద్దాయిలు గా ఉన్నారు. అరెస్ట్ అయిన నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపగా, గౌరవనీయ కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో ఏ 1 ముద్దాయి అయిన పిల్లి సింహాచలం అను నిందితుడు ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ఐ తెలిపారు.

## ఏడిబి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ , విశ్వం వాయిస్ న్యూస్:** సాగరమాల పథకంలో భాగంగా కాకినాడ బీచ్ నుండి రాజానగరం వరకు అభివృద్ధి చేస్తున్న రోడ్డు ఆధునికరణ, విస్తరణ పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడంతో స్వయంగా రంగంలోకి దిగిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం సంబంధిత అధికారులు, గుత్తేదారులతో కలిసి ఉండూరు జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులను, అలాగే సామర్లకోట సమీపంలో నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడిబి రోడ్డు విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి నారా లోకేష్ బాబు పర్యటనలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన సహచర ఎంపీలతో కలసి పాల్గొన్నారు. మొదట ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ఆయన అధికార నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర–రాష్ట్ర సహకారం, యువత భవిష్యత్తు వంటి కీలక అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగింది.తదుపరి భారత ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, మంత్రి శ్రీ నారా లోకేష్ ఆహార ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు, పెట్టుబడి అవకాశాలు మరియు సహకార అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పన మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్రమంత్రిని నారా లోకేష్ కోరడం జరిగింది.తదుపరి కేంద్ర విద్యా శాఖ, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత శాఖలకు మంత్రి దర్మేంద్ర ప్రధాన్ ను కలిశారు ఈ సమావేశంలోరాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి,లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని శివనాథ్(చిన్ని), భైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ శరవణ సేవా కార్యక్రమం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ సభ్యులు ఆర్ రవి శంకర్ పట్నాయక్, సుమల 39వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విముక్తి కుష్టురోగుల కాలనీలో ఉన్న పీడితులకు ప్రత్యేక భోజనాన్ని అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ తరపున బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ ఈ దంపతుల స్ఫూర్తిదాయకమైన సామాజిక బాధ్యతను ప్రశంసించారు. క్లబ్ వ్యవస్థాపకుడు దిలీప్ కుమార్ సధనాని, సభ్యుల సేవాభావాన్ని కొనియాడుతూ, మనం చేయు సేవలు నిజమైన ఆనందాన్ని ప్రసాదిస్తాయని వివరించారు. క్లబ్ కోశాధికారు దామిశెట్టి శ్రీనివాసరావు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగ డేను విజయవంతం చేయండి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 21 మెగా యోగా డే కాకినాడ నూకాలమ్మ టెంపుల్ దగ్గర నుండి మూడు లైట్ల జంక్షన్ మీదుగా దేవాదాయ శాఖ కార్యాలయం వరకు 2 వేల నుండి 3 వేల మంది వివిధ ప్రభుత్వ కార్యాలయ ల అధికారులు, సిబ్బందితో ఉదయం 6.30 గంటల నుండి 9.00 గంటల వరకు పెద్దఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 21న 2 వేల నుండి 3 వేల మంది వివిధ ప్రభుత్వ కార్యాలయ అధికారులు, వారి కార్యాలయ సిబ్బందితో ఉదయం 6.30 గంటల నుండి 9.00 గంటల వరకు కాకినాడ నూకాలమ్మ టెంపుల్ దగ్గర నుండి మూడు లైట్ల జంక్షన్ మీదుగా దేవాదాయ శాఖ కార్యాలయం వరకు జిల్లా స్థాయి ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. మెగా యోగ డే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.. ఈ నెల 20 తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 21 వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు ఈ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం , ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించాలని,సాధారణ ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.మున్సిపల్ అధికారులు రోడ్డును పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 21న శనివారం ఉదయం 6.30 నిముషాల నుంచి 9.00 గంటల వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు

## అనధికారిక లేఔట్లలో హౌసింగ్ లోన్ మాయాజాలం
### మాజీ ఎంపీటీసీ పితాని



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ పరిధి తూరంగి గ్రామంలో అనధికార లేఅవుట్లలో బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ ద్వారా పంచాయతీకి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి కొంతమంది కూటమి నాయకుల రూపంలో గండి పడుతోంది. కొందరు కూటమి నేతలు హౌసింగ్ రుణాలు పేరుతో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది . గ్రామంలో హౌసింగ్ లోన్ లేకుండా అనధికారిక లేఅవుట్లలో బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, గ్రామపంచాయతీ కార్యదర్శి నాకెందుకులే అంటూ పట్టించుకోకపోవడం గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నాన్ లే అవుట్ లలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్లాన్ ఇచ్చారని, గతంలో పనిచేసిన కార్యదర్శి షోకాజ్ నోటీసు జారీ చేసారు. అదే లేఅవుట్ లో నేడు హౌసింగ్ లోన్ పేరుతో బిల్డింగ్ నిర్మాణాలు చేస్తుంటే%ా

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




# కీరవాణి నుంచి భీమ్స్ చేతికి విశ్వంభర?




తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పరంగా ప్రస్తుతం స్పెషల్ సాంగ్ ఒక్కటే బ్యాలన్స్ ఉందని సమాచారం. అయితే ఈ సాంగ్ ఇంకా ఒకే కాలేదని.. కీరవాణి సంగీతం అందించిన సాంగ్ చిరుకి నచ్చలేదని.. అందుకే.. కొత్త సంగీత దర్శకుడు భీమ్స్‌తో చిత్రయూనిట్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి చిత్రబృందం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



# వెండిమబ్బులలో అందాల జాబిలమ్మ

తెలుగు సినీరంగంలో హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు అందుకోని హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఇప్పటికీ ఈ బ్యూటీకి సరైన ఆఫర్స్ రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తెలుగులో తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది ప్రగ్యా జైస్వాల్. అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ప్రగ్యా.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అంతేకాదు.. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా క్రేజ్ రాలేదు. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోలతోపాటు పలువురు స్టార్స్ సరసన నటించిన ప్రగ్యా.. ఇప్పుడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. తాజాగా ఆమె ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. కంచె సినిమాలో తన నటనకుగానూ ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. అలాగే బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ ఆ అదృష్టం ఆమెకు కలిసిరాలేదు. ఈ సినిమా తర్వాత ప్రగ్యాకు అంతగా ఆఫర్స్ అంతగా రాలేదు. ప్రస్తుతం బాలయ్య నటిస్తోన్న అఖండ సీక్వెల్ అఖండ 2లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఆమె సిల్వర్ చీరలో అందమైన జాబిలమ్మగా మెరిసిపోతుంది. వెండిమబ్బులలో మెరిసిన వెన్నెలమ్మగా కనిపిస్తుంది. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే అందాల పోటీలలో పాల్గొంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండ్షియ 2008లో పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్ టైటిల్ గెలుచుకుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com